కర్ణాటక ప్రభుత్వం

పసిడి తెలుగు

అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

Text Cum Work Book

1

భాగం – 1

Part - 1

ఒకటవ తరగతి

First Standard

ప్రథమ భాష – తెలుగు

Telugu First Language

పరిష్కృత ప్రతి

(Revised)

KARNATAKA TEXT BOOK SOCIETY(R)
6th Cross, Malleshwaram,
Bengaluru - 560 003.

@KTBS NOT TO BE REPUBLISHED

Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which inturn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are three core subjects namely mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- making the child the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely Constructive approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

The most important objectives of teaching language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The textbook society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

Nagendra Kumar
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

Prof. G. S. Mudambadithaya
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

© KTBS
NOT TO BE REPUBLISHED

తొలిపలుకు

2013 – 2014 వ విద్యాసంవత్సరం కర్నాటక ప్రభుత్వం రాష్ట్రమంతటా ఒకటవ తరగతి పాఠ్యసహిత అభ్యాస పుస్తకాలను తెలుగు, కన్నడ, ఉర్దు, తమిళం, మరాఠి భాషలలో ప్రవేశ పెడుతోంది. జాతీయ పాఠ్యప్రణాళికా చట్టం 2005 లోని సూచనలకు అనుగుణంగా కర్నాటక రాష్ట్ర పాఠ్యప్రణాళిక రచనకు కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి) సమన్వయ కర్త శ్రీ మూడంబడిత్తాయగారి ఆధ్వర్యంలో ఆయా భాషల పాఠ్య ప్రణాళికలను, పాఠ్యాంశ ప్రణాళికలను సిద్ధపరచడానికి సమితులను నియమించింది.

యన్. సి. ఎఫ్. 2005 ప్రకారం విద్యార్థులలో స్త్రీ–పురుష తారతమ్యాన్ని, కులమత బేధాలను నివారించే ప్రయత్నం ప్రాథమిక దశనుండే అమలు చేయడం జరిగింది. అందులోనూ ముఖ్యంగా కార్యాచరణాల ద్వారా బోధన జరిగేలా పాఠ్యపుస్తకాన్ని రాయడం జరిగింది.

ఈ పాఠ్యసహిత అభ్యాస పుస్తకం కనీస అభ్యసన స్థాయిలను అనుసరించి, సామర్థ్యాల ఆధారంగా రాయడం జరిగింది. ఇందులో పిల్లల్ని దృష్టిలో ఉంచుకొని రాయడమే కాకుండా ఉత్సాహకరమైన విద్యాభ్యాసానికి పునాది వేయడానికి సహకరిస్తుంది.

పిల్లలలో భాషా నైపుణ్యాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖన నైపుణ్యాలను పెంపొందించడానికి, కృత్యాధారిత పద్ధతిలో నేర్పేందుకు అనుకూలంగా రచన చేయడం జరిగింది. నైతిక విలువలు పెంపొందించేందుకు నీతికథలు చేర్చబడ్డాయి. అలాగే తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు, కళల పరిచయం చేసి, పాఠ్యాంశాలు పొందుపరచబడ్డాయి. ఇందులో అభినయ గేయాలు శిశుకేంద్రీకృతంగా విద్య అభ్యసించడానికి సహాయం చేస్తాయి.

ఈ పాఠ్యపుస్తక రచనలో సహాయ సహకారాలు అందించిన పాఠ్యపుస్తక సంఘం సమన్వయ కర్త లైన శ్రీ మూడంబడిత్తాయగారికి, కర్నాటక పాఠ్యపుస్తకం సంఘం(రి) వరిష్ఠ సహాయ నిర్దేశకులు గారికి, పరిశీలకులు శ్రీ ఎన్. రాజారెడ్డిగారికి మరియు రచనా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను.

డా. కె. ఆశాజ్యోతి

అధ్యక్షులు

NOT TO BE REPUBLISHED ©KTBS

TEXT BOOK COMMITTEE

Chairperson :

Smt. Dr. K. Ashajyothi; H. O. D. of Telugu, Bengaluru University, Gnana Bharathi, Bengaluru - 08

Members :

Sri. G. Ravindrareddy; H.M, Govt. Telugu H. P. S, O. P. H. Road, Shivajinagar, Bengaluru - 01

Smt. R.S. Usharani; A.M, Govt. Telugu H. P. S, Murphy Town, Ulsoor, Bengaluru - 08.

Smt.V. Jyothirmayi; A.M, Govt. Telugu H. P. S, Kamakshamma layout, Yelahanka, Bengaluru - 064.

Smt.P. Bhavani; A.M, Govt. Telugu H. P. S, Doddaballapur, Bengaluru Rural Dist

Scruitiniser :

Sri. N. Rajareddy; Principal, B.B.M.P. Jr. College, Tusker Town, Shivajinagar, Bengaluru - 051

Artist :

Sri Shinge; Drawing teacher, Karnataka High school, Dharwad

Chief Co-ordinator :

Sri Prof G. S. Mudambadithaya; Curriculum, Revision and Text Book Preparation, Text Book Society, Bengaluru

Chief Advisors :

Sri. Nagendra Kumar, Managing Director, Karnataka text book Society, Bengaluru.

Smt. Nagamani, Deputy Director, karnataka text book Society, Bengaluru.

Programme Co-Ordinator :

Smt. M. Bhagyavathamma, ADPI, Karnataka Text Book Society, Bengaluru.

©KTBS
NOT TO BE REPUBLISHED

ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

© KTBS NOT TO BE REPUBLISHED

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

©KTBS NOT TO BE REPUBLISHED

(ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ)
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು

ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು

ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

ಅಧ್ಯಕ್ಷರು

ಎಸ್. ದೇವೇಂದ್ರ : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸರ್ಕಾರಿ ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

ಸದಸ್ಯರು

ಶ್ರೀ. ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

ಶ್ರೀ. ಡಿ. ಭುವನಾನಂದ : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ. ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀ. ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

ಶ್ರೀ. ಈಶ್ವರಪ್ಪ : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಜಾಲಹಳ್ಳಿ ಪಶ್ಚಿಮ ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿ ಸರ್ಕಲ್, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

ಶ್ರೀ. ಎ. ಶ್ರೀನಿವಾಸ : ತೆಲಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

ಶ್ರೀ.ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ಪ್ಲಾಟ್‌ನಂ 87, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

ಶ್ರೀ. ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಹೊಸಪೇಟೆ ತಾ.ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:

ಶ್ರೀ ಎಂ. ಪಿ. ಮಾದೇಗೌಡ : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

ಶ್ರೀಮತಿ ಎಂ. ಡಿ. ಉಷಾ : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:

ಶ್ರೀ ಶಂಕರೇ ಗೌಡ. ಎಲ್ : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

NOT TO BE REPUBLISHED ©KTBS

విషయ సూచిక

P9B1V3

క్రమసంఖ్య	పాఠం పేరు	పుటసంఖ్య
1	చిలుక	1
2	ఏడు చేపలు	5
3	పాపల్లారా రారండి	8
4	వానదేవుడా!	11
5	ఉపాయం	15
6	ఊయల	18
7	వర్ణమాలలోని అచ్చులు అ – ఋ	21
8	అంకెల గేయం	35
9	వర్ణమాలలోని అచ్చులు ఎ – అః	39
10	కౌరవులు – పాండవులు	55
11	హల్లులు క – ఙ	59
12	పరిశుభ్రత	68
13	హల్లులు చ – ఞ	71

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-1

చిలుక

Q3B7R5

అందమైన చిలుక ముక్కు
ఎర్ర ఎర్రనా!
చిలుక కట్టిన చీర రంగు
పచ్చ పచ్చనా!
చిలుక కొట్టిన జాంపండు
కమ్మ కమ్మనా!
గజ్జె కట్టిన చిలుక కాలు
ఘల్లు ఘల్లునా!
చిలుక పలికిన పలుకులేమో
తియ్య తియ్యనా!

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి:

అందం; ముక్కు; ఎర్రన; చీర; పచ్చన; జాంపండు; కమ్మన; గజ్జెలు; ఘల్లున; పలుకులు; తియ్యన.

2. కఠిన పదాలకు అర్థాలు:

అందమైన	=	చక్కనైన
చిలుకకొట్టిన	=	చిలుక కొరికిన
పలుకులు	=	మాటలు
కమ్మన	=	మంచిరుచి
రంగు	=	వర్ణం

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. చిలుక ముక్కు ఏరంగులో ఉంది ?

   ....

2. ఎవరు కట్టిన చీర రంగు పచ్చగా ఉంది ?

   ....

3. చిలుక కొట్టిన జాంపండు ఎలా వుంది ?

   ....

4. గజ్జెలు ఎలా శబ్దం చేస్తున్నాయి ?

   ....

5. ఎవరి పలుకులు తియ్యగా ఉన్నాయి ?

   ....

@KTBS NOT TO BE REPUBLISHED

4. సూచించినట్లు చెప్పండి:

ఉదా: అమ్మ – నాన్న

1. అక్క –
2. అన్న –
3. అత్త –
4. పిన్ని –

5. కింది ఖాళీలను నింపడానికి సరైన పదాలు చెప్పండి:

1. అందమైన చిలుక .... ఎర్ర ఎర్రనా!
2. చిలుక కట్టిన చీర ....
3. చిలుక కొట్టిన .... కమ్మ కమ్మనా!
4. చిలుక పలికిన పలుకు లేమో ....

6. పక్షుల పేర్లు చెప్పండి:

7. జతపరచి చెప్పండి :

'అ'	'ఆ'
చిలుక ముక్కు	ఘల్లు ఘల్లున
చీర	కమ్మకమ్మన
పలుకులు	ఎర్ర ఎర్రన
జాంపండు	తియ్యతియ్యన
గజ్జెలు	పచ్చపచ్చన

@KTBS NOT TO BE REPUBLISHED

౮. కింది జంటపదాలు పలకండి:

అంద చందాలు

ఆట పాటలు

ఇరుగు పొరుగు

ఈడు జోడు

౯. మీకు తెలిసిన కొన్ని అభినయ గేయాలను హావభావాలతో చెప్పండి.

౧౦. వృత్తాలకు వాటి కింద తెల్పిన రంగులను వేయండి.

పసుపు ఎరుపు ఆకుపచ్చ నీలం

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-2	ఏడు చేపలు

N4Y5Q2

అనగనగా ఒక రాజు. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు. వారు వేటకు పోయి ఏడు చేపలు తెచ్చారు. ఏడు చేపలు ఎండబెట్టారు. అందులో ఒక చేప ఎండలేదు.

రాజకుమారులు : చేపా! చేపా! ఎందుకు ఎండలేదు ?



చేప : గడ్డి మోపు అడ్డం వచ్చింది.

రాజకుమారులు : గడ్డి మోపా! గడ్డి మోపా!
ఎందుకు అడ్డం వచ్చావు ?

గడ్డి మోపు : ఆవు నన్ను మేయలేదు.

రాజకుమారులు : ఆవూ! ఆవూ! గడ్డిని ఎందుకు
మేయలేదు ?

ఆవు : పనివాడు నన్ను మేపలేదు.

రాజకుమారులు : పనివాడా! పనివాడా!
ఆవును ఎందుకు మేపలేదు ?

పనివాడు : అవ్వ నాకు బువ్వ పెట్టలేదు

రాజకుమారులు : అవ్వా అవ్వా పనివాడికి
ఎందుకు బువ్వ పెట్టలేదు ?

అవ్వ : పాప ఏడుస్తోంది ?

రాజకుమారులు : పాపా! పాపా! ఎందుకు
ఏడుస్తున్నావు ?

©KTBS
NOT TO BE REPUBLISHED

పాప	:	చీమ నన్ను కుట్టింది.
రాజకుమారులు	:	చీమా! చీమా! పాపను ఎందుకు కుట్టావు ?
చీమ	:	నా బంగారు పుట్టలో వేలు పెడితే నేను కుట్టనా!

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి:

వేట; ఏడుచేపలు; గడ్డి మోపు; పనివాడు; అవ్వ; బువ్వ; చీమ; కుట్టింది.

2. కఠిన పదాలకు అర్థాలు:

మేయు = తిను

కుట్టు = కొరుకు

బువ్వ = అన్నం

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. రాజుకు ఎంతమంది కొడుకులు ?

....

2. రాజకుమారులు ఎన్ని చేపలు తెచ్చారు ?

....

3. పనివాడు ఆవును ఎందుకు మేపలేదు ?

....

4. పాప ఎందుకు ఏడ్చింది ?

....

5. పాపను చీమ ఎందుకు కుట్టింది ?

....

4. కింది ఖాళీలను నింపడానికి సరైన పదాలు చెప్పండి:

1. గడ్డి మోపు .... వచ్చింది.
2. ఆవు .... నన్ను మేయలేదు.
3. పాప .... ?
4. చీమ .... కుట్టింది.

5. ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి:

1. "గడ్డిమోపు అడ్డం వచ్చింది."
2. "పనివాడా! పనివాడా! ఆవును ఎందుకు మేపలేదు."
3. "పాప ఏడుస్తోంది."

6. భావ వ్యత్యాసమున్న భావాలు



7. కింది వాటిని గుర్తించండి:

8. సూచించినట్లు చెప్పండి:

ఉదా: రాశాడు – రాస్తారు

1. చూశాడు –
2. తిన్నాడు –
3. విన్నాడు –

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-౩	పాపల్లారా రారండి



పాపల్లారా రారండి
రేపటిలోకం మీదండి
ఆటలు చక్కగా ఆడండి
ఆరోగ్యంగా ఉండండి

పాటలు కమ్మగా పాడండి
పరమానందం పొందండి
చదువులు చక్కగా చదవండి
బుద్ధికి సొగసులు దిద్దండి

పరులకు సాయం చేయండి
నిజమగు నరులమనిపించండి
మంచిని జగతిలో నింపండి
పాపల్లారా రారండి.
రేపటిలోకం మీదండి.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి:

లోకం	చక్కగా	ఆరోగ్యం	పాటలు
కమ్మగా	చదువులు	సాయం	మంచి
సౌఖ్యం	జగతి	బుద్ధి	సొగసు

2. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. రేపటిలోకం ఎవరిది ?

....

2. పిల్లలు ఎలా ఉండాలి ?

....

3. పాటలు ఎలా పాడాలి ?

....

4. చదువులు ఎలా చదవాలి ?

....

5. బుద్ధికి ఏమి దిద్దాలి ?

....

6. పరులకు ఏమి చేయాలి ?

....

7. జగతిలో ఏమి పెంచాలి ?

....

8. జగతిలో ఏమి నింపాలి ?

....

9. ఆటలు ఎలా ఆడాలి ?

....

@KTBS NOT TO BE REPUBLISHED

3. కింది పాట పాడిస్తూ చెమ్మ - చెక్క ఆట ఆడించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

చెమ్మ చెక్క	–	చారడేసి మొగ్గ
అట్లుపోయంగ	–	ఆరగించంగ
అరచేతిలో గవ్వ	–	ఆడుకుందాం రండి
సుబ్బమ్మ షష్టి	–	చూచి వద్దాం రండి
ఆకు పువ్వుల దండ	–	అడిగి వద్దాం రండి
ఆరు బయట స్థలంలో	–	ఆడుకుందాం రండి
ముత్యాల చెమ్మ చెక్క	–	ముగ్గు లెట్టంగ
రత్నాల చెమ్మ చెక్క	–	రాలు గట్టంగ
ముత్యాల పందిట్లో	–	ముగ్గు లెట్టంగ
రత్నాల పందిట్లో	–	రంగులెయ్యంగ

చెమ్మ చెక్క చేయుమక్కా

4. మరికొన్ని సరళ గేయాలు చెప్పించండి.

పాఠం-4	వానదేవుడా!

–జి. సుమలత ఆర్. రెడ్డి

వానల్లు కురవాలి వానదేవుడా!
వరిచేలు పండాలి వానదేవుడా!
నల్లాని మేఘాలు వానదేవుడా!
చల్లంగ కురవాలి వానదేవుడా!

చేలన్ని నిండాలి వానదేవుడా!
మేలంచు పొగడాలి వానదేవుడా!
మొనలన్ని ఎదగాలి వానదేవుడా!
వెన్నులైన వెయ్యాలి వానదేవుడా!



చేలన్ని పండాలి వానదేవుడా!
పంటల్లు పండాలి వానదేవుడా!
భాగ్యాలు నింపాలి వానదేవుడా!
పండుగలు చేస్తాము వానదేవుడా!

మా ఊరి చెరువైన వానదేవుడా!
ముంచెత్తి పోవాలి వానదేవుడా!
కప్పలకు పెళ్ళిళ్ళు వానదేవుడా!
గొప్పగా చెయ్యాలి వానదేవుడా!

©KTBS
NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి:

వర్షం	చేలు	మేఘం	చల్లంగ
మేలంచు	వెన్ను	పంటల్లు	భాగ్యాలు
పండుగ	చెరువు	కప్ప	పెళ్ళి

౨. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. ఏమి కురవాలి ?

....

2. ఏమి నిండాలి ?

....

3. ఏమి ఎదగాలి ?

....

4. ఏమి పండాలి ?

....

5. ఏమి నింపాలి ?

....

6. ఎవరికి పెళ్ళిళ్ళు ?

....

౩. కింది వాటికి అవును / కాదు చెప్పండి:

1. వరిచేలు పండకూడదు.
2. పంటల్లు పండాలి.
3. భాగ్యాలు నిండకూడదు.
4. పండుగలు చేస్తాము.
5. కప్పలకు పెళ్ళిళ్ళు గొప్పగా చెయ్యాలి.

౪. ఈ గేయంలోని తర్వాతి ఖాళీలో ఏమొస్తుందో చెప్పండి:

వానల్లు కురవాలి వాన దేవుడా!

....

నల్లాని మేఘాలు వాన దేవుడా!

....

@KTBS NOT TO BE REPUBLISHED

చేలన్నీ నిండాలి వాన దేవుడా!

....

మొనలన్నీ ఎదగాలి వాన దేవుడా!

....

చేలన్నీ పండాలి వాన దేవుడా!

....

5. కింది ప్రాస పదాలు పలకండి.

కురవాలి – మెరవాలి.

ఎదగాలి – పెరగాలి.

వెయ్యాలి – చెయ్యాలి.

చెరువు – కరువు.

6. కింది గేయాన్ని రాగయుక్తంగా పాడించండి.

చాలా చాలా బొమ్మల్లూ
చక్కనైన బొమ్మల్లూ
నీ బొమ్మ పేరేమి ?
సీతమ్మ శ్రీరాములు
చక్కని కీలు కడియాలూ
ఎవరు చేయించారు ?
శ్రీరాములు చేయించారు
సీతమ్మ పెట్టుకుంది

ఇలాంటి మరి కొన్ని చిరు గేయాలు పిల్లలకు చెప్పించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

7. చుక్కలు చేర్చి రంగులు వేయండి.



8. వాడుకలో ఉన్న పిల్లలకు తెలిసిన గేయాలు పాడేలా ప్రోత్సహించండి.

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-5	ఉపాయం

కాకి ఒకటి నీళ్ళకొరకు
కావు కావు మనుచును
ఊరు వాడ అంతయూ
వెదకి వెదకి చూసెను.

నీరు కానరాకపోయె
చివరి కొక్క కుండలోన
చేరడు నీళ్ళు వుండెను
కడవ మీద నిలచి తాను
నీరు తాగ చూసెను

అడుగునందు నీరు ఉండె
అందదాయె తాగను
ఏమి చేయవలెనటంచు
తనలో తాను తలచెను

చిన్న చిన్న రాళ్ళు తెచ్చి
చేర్చి కడవ నింపెను
నీరు పైకి వచ్చెను
కాకి తాగి ఎగిరెను.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి:

ఊరు; వాడ; కానరాక; చేరెడు; తలచెను; అడుగునందు; అందదాయె; తనలోతాను.

2. కఠిన పదాలకు అర్థాలు:

కానరాక = కనపడకుండా ఉండుట; గొంతు ఎండి పోవు = దాహంవేయు.

తలచు = అనుకొను.

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. కాకి నీళ్ళకోసం ఎక్కడ తిరిగింది ?
2. ఎవరి గొంతు ఎండిపోయింది ?
3. కడవలో నీరు నిండుగా ఉన్నాయా ?
4. కడవలో కాకి వేటిని వేసింది ?
5. కాకి నీరు ఎప్పుడు తాగింది ?

4. కింది వాటిని గుర్తించి, చెప్పండి:





5. వదలి వేయబడిన పద్యాన్ని పలకండి:

కాకి ఒకటి నీళ్ళకొరకు

....

ఊరు వాడ అంతయూ

....

నీరుకాన రాక పోయె

....

© KTBS NOT TO BE REPUBLISHED

౬. అవును/కాదు చెప్పండి:

1. కాకికి ఆకలేసింది.
2. కడవలో చేరెడు నీళ్ళువున్నాయి.
3. కడవలో కాకి మన్ను వేసింది.

౭. సూచించినట్లు చెప్పండి:

ఉదా: చీమ – చీమలు

1. కాకి –
2. కడవ –
3. రాయి –
4. పక్షి –
5. జంతువు –

౮. మీకు తెలిసిన పక్షులు, జంతువుల అరుపులు అనుకరించండి:

ఉదా: పిల్లి – మ్యావ్

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-6	ఊయల

G6M8D6

అదిగదిగో ఉయ్యాలా
అందాల ఉయ్యాలా

ఊగు ఊగు ఉయ్యాలా
ఊగుదాం ఊగుదాం ఉయ్యాలా

చింత చెట్టు కొమ్మల్లో ఉయ్యాలా
చక్కగా ఊగుదాం ఉయ్యాలా

మర్రి చెట్టు ఊడల్లో ఉయ్యాలా
మళ్ళీ మళ్ళీ ఊగుదాం ఉయ్యాలా

జువ్విచెట్టు కొమ్మల్లో ఉయ్యాలా
రివ్వుమని ఊగుదాం ఉయ్యాలా

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

సూచన : ఈ కార్యకలాపాలను ఉపాధ్యాయులు పిల్లలతో చెప్పించాలి.

1. కింది పదాల్ని పలికించండి:

చక్కగా, వేగంగా, ఊగుదాం, మళ్ళీ మళ్ళీ, రివ్వుమని

2. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. చింత చెట్టు కొమ్మల్లో ఎలా ఊగుదాం ?
2. ఏ చెట్టులో మళ్ళీ మళ్ళీ ఊగుదాం ?
3. జువ్వి చెట్టులో ఎలా ఊగుదాం ?

౩. ఈ గేయంలోని తర్వాతి ఖాళీలో ఏమొస్తుందో చెప్పించండి:

అదిగదిగో ఉయ్యాలా

....

ఊగు ఊగు ఉయ్యాలా

....

మర్రి చెట్టు ఊడల్లో ఉయ్యాలా

....

జువ్వి చెట్టు కొమ్మల్లో ఉయ్యాలా

....

౪. కింది వాటిలో దేనిపైన ఊయలలాగా ఊగవచ్చును '✓' ఈ గుర్తించండి.

[ ]



[ ]

[ ]



[ ]



[ ]

@KTBS NOT TO BE REPUBLISHED

5. మీరు కింది వాటిలో ఏయే రకపు ఊయలలో ఊగారో '✓' ఈ గుర్తుతో గుర్తించండి.

[ ]

[ ]

[ ]



[ ]



[ ]

[ ]

6. కింది చుక్కలను కలపండి. రంగువేయండి. బొమ్మ పేరు చెప్పండి.



@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-7	వర్ణమాలలోని అచ్చులు అ - ఋ

L4X5Q6

అ

అమల అరటి పండు తెచ్చింది.
అలమర లోపల పెట్టింది.
అల్లరి కోతి చూసింది.
అరటి పండు తినింది.





అమ్మ **అరటి**

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి:**

అర అటక అలమర అల అరక అవతల

2. **చిత్రాలను గుర్తించి ; ఖాళీలో అక్షరం రాయండి.**





.... మర .... ల

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి:

అ	అ	అ	అ	అ	అ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఆ



ఆవు ఇచ్చె కమ్మని పాలు
ఆరోగ్యానికి ఎంతోమేలు



ఆవు **ఆకు**

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి:**

ఆట ఆమడ ఆవకాయ ఆకు ఆవులు ఆకతాయి

2. **చిత్రాలను గుర్తించి; ఖాళీలో అక్షరం రాయండి.**

.... కు .... ట

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి, రాయండి.

ఆ	ఆ	ఆ	ఆ	ఆ	ఆ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఇ



ఇల్లు ఇల్లు ఇటుకల ఇల్లు.
ఇసుకతో కలిపి కట్టిన ఇల్లు.
ఇలలో కావాలి అందరికీ ఇల్లు.



ఇల్లు ఇటుక

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి

ఇల ఇసుక ఇవతల ఇది ఇనుము ఇంధనం

2. చిత్రాలను గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.



.... ల్లు .... టుక

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఇ	ఇ	ఇ	ఇ	ఇ	ఇ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఈ

కాకికి దొరికె నెమలి ఈక.
ఈకను తెచ్చి తోకకు గుచ్చె.
ఈకను చూసుకుని ఎంతో మురిసె.



ఈక ఈల

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఈత ఈవల ఈగతల ఈగ ఈదర ఈతచెట్టు

2. **చిత్రాలను గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.**





.... గ .... ల

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఈ	ఈ	ఈ	ఈ	ఈ	ఈ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఉ

కొమ్మ మీద ఉడతమ్మా
కిందికి కొంచెం రావమ్మా
ఉసిరి కాయలు తేవమ్మా
ఉడత సాయం చేయమ్మా

ఉడుత **ఉల్లి**

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఉమ ఉరువు ఉంగరం ఉప్పు ఉగాది ఉలవలు

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

..............డుము ....ంగరం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి రాయండి.

ఉ	ఉ	ఉ	ఉ	ఉ	ఉ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఊ

ఊయలమ్మ ఊయల
ఊగుతోంది ఊయల
ఊయలలో చిన్నిపాప
ఊగుతోంది ఊయల



ఊయల

ఊడ

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

ఊరు ఊరుకో ఊరగాయ ఊక ఊపిరి ఊటబావి

2. చిత్రాలను గుర్తించి; ఖాళీలో అక్షరం రాయండి.

............యల ....రు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి రాయండి:

ఊ	ఊ	ఊ	ఊ	ఊ	ఊ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఋ

ఋషి యాగం చేశాడు
వానలు ఎన్నో కురిశాయి
పంటలు బాగా పండాయి
జనులు ఎంతో సంతోషించారు

ఋషి

ఋతువు

1. **కింది పదాలను పలకండి:**

ఋతువు ఋజువు ఋణం ఋషి

2. **చిత్రాలను గుర్తించి; ఖాళీలో అక్షరం రాయండి.**

.... షి ....తువు

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఋ	ఋ	ఋ	ఋ	ఋ	ఋ

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-8	అంకెల గేయం

ఒకటి ఒకటి ఒప్పుల కుప్ప
రెండు రెండు రెక్కల పిట్ట

మూడు మూడు ముక్కాలి పీట
నాలుగు నాలుగు ఆవుకి కాళ్ళు నాలుగు

ఐదు ఐదు అరచేతి వ్రేళ్ళు ఐదు
ఆరు ఆరు ఋతువులు ఆరు

ఏడు ఏడు స్వరాలు ఏడు
ఎనిమిది ఎనిమిది దిక్కులు ఎనిమిది

తొమ్మిది తొమ్మిది గ్రహాలు తొమ్మిది
పది పది రెండు ఐదులు పది.

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. **కింది పదాల్ని పలికించండి.**

ఒకటి	రెండు	మూడు	నాలుగు	ఐదు
ఆరు	ఏడు	ఎనిమిది	తొమ్మిది	పది

2. **తర్వాతి ఖాళీలో ఏమొస్తుందో చెప్పించండి.**

ఒకటి ఒకటి ....
రెండు రెండు ....
ఆరు ఆరు ....

తొమ్మిది తొమ్మిది ....

పది పది ....

౩. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి.

1. ఆవుకు కాళ్ళు ఎన్ని ?

   ....

2. అరచేతి వ్రేళ్ళు ఎన్ని ?

   ....

3. గ్రహాలు ఎన్ని ?

   ....

4. ఋతువులు ఎన్ని ?

   ....

౪. కింది వాటిని జతచేయండి.

1.	★ ★ ★ ★
2. 	
3.	
4. ★ ★ ★ ★	

౫. చిత్రాలు చూసి పేర్లు చెప్పండి.



@KTBS
NOT TO BE REPUBLISHED

౬. చుక్కలు కలపండి. అదేమిటో కనుక్కోండి. రంగువేయండి.

@KTBS
NOT TO BE REPUBLISHED

7. బొమ్మను చూడండి. ఏయే పనులు జరుగుతున్నాయో గమనించండి.

1. బస్టాండులో ఎన్ని బస్సులున్నాయి ?

8. ఉపాధ్యాయులకు సూచనలు.

వివిధ వస్తువులను ప్రదర్శించి, అంకెలు చెప్పించండి.

వస్తువులను లెక్కించడాన్ని చెప్పించండి.

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-9	వర్ణమాలలోని అచ్చులు ఎ - అః

ఎ

ఎలుక జాతర కెళ్ళింది
ఎన్నో వింతలు చూసింది
ఎండన తాను అలిసింది
ఎలుగు బంటిపై కూచుంది
ఎలుక ఇంటికి చేరింది



ఎలుక　　　　ఎద్దు

1. కింది పదాలను పలకండి.

ఎండ　ఎడారి　ఎనిమిది　ఎర　ఎకరం　ఎండాకాలం

2. చిత్రాలను గుర్తించి; ఖాళీలో అక్షరం రాయండి:

..........లుక　　　　..........లుగు

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి, రాయండి.

ఎ	ఎ	ఎ	ఎ	ఎ	ఎ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఏ

ఏనుగమ్మ ఏనుగు
పొడవు తొండం ఏనుగు
చిన్ని కళ్ళ ఏనుగు
లావు కాళ్ళ ఏనుగు
ఏలూరొచ్చింది ఏనుగు





@KTBS NOT TO BE REPUBLISHED

ఏనుగు ఏతం

1. **పదాలను పలకండి.**

ఏతం ఏనుగు ఏరువాక ఏది ఏలూరు ఏటవాలు

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**



............నుగు ....తం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఏ	ఏ	ఏ	ఏ	ఏ	ఏ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఐ

చల్ల చల్లని ఐస్క్రీం
ఐలవరం ఐస్క్రీం
ఐదు రూపాయల ఐస్క్రీం



ఐదు ఐరావతం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఐన ఐసు ఐకమత్యం ఐతే ఐక్యత ఐరావతం

2. **చిత్రాలు గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.**



.........దు ....రావతం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఐ	ఐ	ఐ	ఐ	ఐ	ఐ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఒ

అమ్మ ఒడిలో చిన్నిపాప
మిఠాయి అంగడి చూసింది
మిఠాయి ఒకటి కావాలంది.
ఒక మిఠాయి కొనిచ్చింది.

ఒంటె

ఒడ్డాణం

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

ఒడి   ఒకడు   ఒర   ఒంటె   ఒంటరి   ఒడిలోన

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.

............ర

................ంటె

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఒ	ఒ	ఒ	ఒ	ఒ	ఒ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఓ

ఓబులేసు ఓరిమితో
ఓనమాలు నేర్చుకొన్నాడు
ఓడలో ఉద్యోగం దొరికింది







ఓడ ఓటు

@KTBS NOT TO BE REPUBLISHED

1. క్రింది పదాలను పలకండి.

ఓటు ఓపిక ఓనమాలు ఓర్పు ఓటమి ఓరచూపు

2. చిత్రాలను గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.





...........డ ....టు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఓ	ఓ	ఓ	ఓ	ఓ	ఓ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఔ



కోతికి ఔటు దొరికింది
ఔటును నోటితో కొరికింది
కోతికి కోపం వచ్చింది
ఔటును మంటలోకి విసిరింది
ఔటు 'ఢాం' అని పేలింది



ఔటు

ఔషధం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఔను ఔనౌను ఔపచారం ఔర ఔచిత్యం ఔదార్యం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి:**



.........టు

.........షధం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఔ	ఔ	ఔ	ఔ	ఔ	ఔ

@KTBS
NOT TO BE REPUBLISHED

అం

అంజలి అంగడికి వచ్చింది
అరిశెలు ఎన్నో కొనింది
అందరికి అరిశెలు పంచింది.

అంగడి   అందెలు

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

అంబ   అంబలి   అంగీకారం   అందం   అందరు   అంకుశం

2. **చిత్రాలు గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

.... దెలు   .... గడి

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

అం	అం	అం	అం	అం	అం

@KTBS
NOT TO BE REPUBLISHED

అః

అంతఃపురంలో రాణులు ఉంటారు
ఋషి తపఃఫలం ధారపోసి
వానలు కురిపించాడు





అంతఃపురం

తపఃఫలం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి:**

అంతఃపురం అంతఃకరణం తపఃఫలం దుఃఖం

2. **చిత్రాలు గుర్తించి, ఖాళీలో అక్షరాలు రాయండి.**



.... పురం

.... ఫలం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

అః	అః	అః	అః	అః	అః

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-10	కౌరవులు - పాండవులు

A9W4B4

పిల్లలూ ! మీరు మహాభారతం, రామాయణం కథలు విన్నారా ! ఈ పాఠంలో మనం మహాభారతంలో గల కౌరవులు - పాండవుల గురించి తెలుసుకొందాం.

హస్తినాపురానికి రాజు ధృతరాష్ట్రుడు. అతనికి వంద మంది కొడుకులు. ఒక కూతురు, వీరిని కౌరవులు అంటారు. వీరిలో పెద్దవాడు దుర్యోధనుడు. కూతురు దుశ్శల.

పాండురాజు ధృతరాష్ట్రుని తమ్ముడు, పాండురాజుకు ఐదుగురు కొడుకులు. వీరిని పాండవులు అంటారు, వీరిలో పెద్దవాడు ధర్మరాజు, మధ్యవాడు అర్జునుడు.

కౌరవులు, పాండవులకు గురువు ద్రోణాచార్యుడు. వీరికి గురు భక్తి ఎక్కువ.

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలకండి:

హస్తినాపురం	ద్రోణాచార్యుడు	కౌరవులు	పాండవులు
రామాయణం	ధర్మరాజు	ధృతరాష్ట్రుడు	దుర్యోధనుడు
అర్జునుడు	మహాభారతం	దుశ్శల	గురుభక్తి

2. అర్థాలు:

1. గురువు = ఉపాధ్యాయుడు; 2. వంద = నూరు.

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి:

1. కౌరవులు ఎంతమంది ?

   ....

2. కౌరవులలో పెద్దవాడెవరు ?

   ....

3. పాండు రాజు ఎవరి తమ్ముడు ?

   ....

4. ధర్మరాజు ఎవరి కొడుకు ?

   ....

5. కౌరవులకు, పాండవులకు గురువు ఎవరు ?

   ....

4. కింది ఖాళీలు నింపడానికి సరైన పదాలు చెప్పండి:

1. పాండు రాజుకు______________ కొడుకులు.
2. హస్తినా పురానికి రాజు______________.
3. పాండవులలో పెద్దవాడు______________.
4. కౌరవులలో పెద్దవాడు______________.
5. ధృతరాష్ట్రుని కూతురు______________.

© KTBS NOT TO BE REPUBLISHED

5. అవును/కాదు చెప్పండి:

1. పాండురాజుకు వంద మంది కొడుకులు.
2. కౌరవులలో దుర్యోధనుడు పెద్దవాడు.
3. ధృతరాష్ట్రుడు పాండురాజు అన్న.
4. ద్రోణాచార్యుడు గురువు.
5. కౌరవులలో మధ్యవాడు అర్జునుడు.

6. జతపరచండి; వాక్యాలు చెప్పండి:

1. చేపలు తింటుంది

2. ఆకులు తింటుంది

3. గింజలు తింటుంది

4. కాయలు తింటుంది

@KTBS
NOT TO BE REPUBLISHED

7. కింది వాక్యాలు అవును / కాదు చెప్పండి.

1. సైకిల్ నేలమీద పోతుంది.
2. విమానం గాలిలో ఎగురుతుంది.
3. చేప నేలమీద జీవిస్తుంది.
4. సింహం ఊరులో ఉంటుంది.
5. గేదెలు పౌడరు పూసుకుంటాయి.

8. పాండవుల పేర్లు:

1. ధర్మరాజు.
2. భీముడు.
3. అర్జునుడు.
4. నకులుడు.
5. సహాదేవుడు.

9. ఉపాధ్యాయులకు సూచన:

పిల్లలకు మహాభారత కథలు చెప్పండి.

✤ ✤ ✤

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-11	హల్లులు క - ఙ

క

పొలంలో కంకులు కాశాయి
పక్షులు కంకులు చూశాయి
కిలకిల రావం చేశాయి
కంకుల పైన వాలాయి

కడవ కమలం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి:

కలం కమల కలబంద కంకి కండలు కందిరీగ

2. చిత్రాలు గుర్తించి. ఖాళీలో అక్షరం రాయండి.

.... డవ .... మలం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

క	క	క	క	క	క

@KTBS
NOT TO BE REPUBLISHED

ఖ

ఆకాశంలో ఖగం ఎగురుతుంది
ఖరం బరువులు మోస్తుంది
భం భం శంఖం మోగుతుంది





ఖడ్గం

1. **కింది పదాలను పలకండి.**

ఖరం ఖలుడు ఖండించుట ఖగం ఖండాలు ఖనిజము

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం నింపండి:**





.... డ్గం .... రం

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఖ	ఖ	ఖ	ఖ	ఖ	ఖ

@KTBS
NOT TO BE REPUBLISHED

గ

గుడిలో గంట మోగింది
దేవుడికి దండం పెట్టాలి
బడిలో గంట మోగింది
పలక బలపం తీయాలి



గద గడియారం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

   గంప గడప గరళం గంట గరిట గణితం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి:**



...........ంట ....ంప

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

గ	గ	గ	గ	గ	గ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఘ

ఆకాశంలో మేఘం నీలంగా ఉంది
ఘటంలో నీరు తియ్యగా ఉంది.



ఘటం మేఘం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

ఘటన ఘనుడు ఘనం ఘనత ఘర్షణ సంఘం

2. చిత్రాలను గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.

............టం మే...............ం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఘ	ఘ	ఘ	ఘ	ఘ	ఘ

@KTBS
NOT TO BE REPUBLISHED

పదాన్ని పలకండి.

వాఙ్మయం

ఙ

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఙ	ఙ	ఙ	ఙ	ఙ	ఙ

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-12	పరిశుభ్రత

–జి. సుమలత ఆర్. రెడ్డి

తన్మయి : అమ్మా పాలు కావాలి.

అమ్మ : తనూ! ముఖం కడుక్కున్నాకే పాలు.

తన్మయి : ఇదివరకే ముఖం కడుక్కున్నాను.

అమ్మ : ఇదిగో పాలు.

తన్మయి : అక్కా! స్కూలు వ్యానుకు టైమయింది వెళదాం! త్వరగా స్నానం చెయ్!

అమ్మ : పావనీ (తన్మయి అక్క) త్వరగా పళ్ళు తోముకునిరా ? పాలు ఇస్తాను.

పావని : పాలు తాగాక, ఉపాహారం వడ్డించమ్మా!

అమ్మ : పావనీ స్నానం చేశావా ?

పావని : అమ్మా! టైమయింది. సాయంత్రం బడి నుండి వచ్చాక స్నానం చేస్తాను.

అమ్మ : పావనీ! బడికి వెళ్ళడానికి ముందుగానే స్నానం చేయడం మంచి అలవాటు

పావని : సరేనమ్మా.... స్నానం అయింది! తనూ ఎక్కడ ?

అమ్మ : తన్మయి ఉపాహారం చేస్తూ ఉంది. నీవు అలాగే ఉండు. తనూ బడికి వెళ్ళిపోతుంది.

పావని : నేను తనూ సమవస్త్రాలు ధరించే లోపే తయారవుతాను ?

తన్మయి : నాన్నా! నా బ్యాగు ఎక్కడుంది. కనబడటం లేదే ? నేను ఎప్పటిలాగే టి.వి మేజా మీదనే ఉంచాను.

నాన్న : ఇదంతా పావనీ పనే, ఎక్కడో దాచి ఉంటుంది. ఏయ్ పావనీ తనూ బ్యాగు ఇవ్వు.

పావని : అలాగే నాన్న! ఇదిగో తనూ బ్యాగు. (పావని కూడా తయారయి తనూతో కలసి సంతోషంగా బయలుదేరి వ్యాను ఎక్కి ఇద్దరూ బడికి చేరుకున్నారు.)

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి.

ముఖం	వ్యాను	స్నానం	పళ్ళు
ఉపాహారం	సాయంత్రం	బడి	సమవస్త్రం
బ్యాగు	మేజా		

2. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. తన్మయి ఎవరిని పాలు అడిగింది ?

   ....

2. తన్మయి ఎవరిని త్వరగా స్నానం చెయ్యమంది ?

   ....

3. పావని ఎప్పుడు స్నానం చేస్తానంది ?

   ....

4. తన్మయి బ్యాగు ఎక్కడ ఉంచాను అంది ?

   ....

5. అక్కా – చెల్లెలు సంతోషంగా ఎక్కడికి చేరుకున్నారు ?

   ....

NOT TO BE REPUBLISHED @KTBS

3. మాదరిలో సూచించినట్లు చెప్పించండి.

మాదరి: తన్మయి ఉపాహారం తినింది.
పావని తన్మయి బడికి వెళ్ళింది.

పళ్ళు తోముకుంది
ముఖం కడుక్కుంది
పాలు త్రాగింది
స్నానం చేసింది
బడినుండి ఇంటికి వచ్చింది
పాలు తాగనని మారాం చేసింది

.... మొదలగు వాక్యాలు

ఇలాగే వాణి, బేబి, జాని, అక్షయ్, ప్రహ్లాద వంటి పేర్లు పిల్లలకు అన్వయించి చెప్పించండి.

4. కింది వాటికి అవును/ కాదు చెప్పండి.

1. పావని తన్మయి కంటే ముందుగా నిద్రలేచింది.
2. పాలు త్రాగిన తర్వాత ముఖం కడుక్కోవాలి.
3. బడికి వెళ్ళే ముందుగా స్నానం చేయాలి.
4. పావని తన్మయి బ్యాగు దాచిపెట్టింది.
5. తన్మయి ఎల్లప్పుడు టి.వి మేజా మీదనే బ్యాగు ఉంచుతుంది.

5. పరిచయమైన సన్నివేశాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.

1. మీ ఊరు పేరేమి ?

   ....

2. మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారు ?

   ....

3. మీ ఊరిలో గ్రంథాలయం ఉందా ?

   ....

4. మీ ఊరిలో ఏ దేవాలయం ఉంది ?

   ....

5. నీవు బడికి ఎలా వస్తావు ?

   ....

6. తరగతిలోని పిల్లలచేత ఈ పాఠంలోని పాత్రలను అభినయింప జేయించండి.

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-13	హల్లులు చ-ఇ

చ

చలికాలం చలి వణికిస్తోంది

చక చక పుల్లలు తేవాలి

చలి మంటను వేయాలి

హాయిగా చలి కాచుకోవాలి.



చక్రం

చందమామ

1. కింది పదాలను పలకండి.

చలి చదువు చదరంగం చమురు చండి చందనం

2. చిత్రాన్ని గుర్తించి ఖాళీలో అక్షరం రాయండి.



............క్రం ....ందమామ

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం కలుపుతూ చుక్కలు కలపండి. రాయండి.

చ	చ	చ	చ	చ	చ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఛ

వానకు ఛత్రి కావాలి

నెమలి పింఛం అందంగా ఉంటుంది.

కృష్ణుని తలపై నెమలి పింఛం ఉంది

ఛత్రి   పింఛం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఛత్రి ఛత్రపతి ఛవి ఛదము ఛలము ఛందస్సు

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

.... త్రి   పిం ....

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఛ	ఛ	ఛ	ఛ	ఛ	ఛ

@KTBS
NOT TO BE REPUBLISHED

జ

జలజ, వనజ స్నేహితులు
వనజ జలజకు జడవేసింది
జడలో పూలు పెట్టింది



జల్లెడ **జడ**

1. కింది పదాలను పలకండి.

జంట జలగ జలచరం జత జలజ జంతువులు

2. చిత్రాలను గుర్తించి; ఖాళీలో అక్షరం రాయండి.





............ట్కా ....ంట

@KTBS
NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

జ	జ	జ	జ	జ	జ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఝ

ఋషి ఝరిలో మునిగాడు
ఝరిలో ఝషం కనిపించింది
ఝషం నీటిలో ఈదుతూంది





ఝరి ఝషం

1. కింది పదాలను పలకండి.

ఝరి ఝషం ఝంఝుం ఝంకారం ఝండా

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.





...........రి ....షం

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఝ	ఝ	ఝ	ఝ	ఝ	ఝ

@KTBS
NOT TO BE REPUBLISHED

జ్ఞ

రాజుగారి ఆజ్ఞను పాటించాలి.

చదువు జ్ఞానం పెంచుతుంది.



జ్ఞాని

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

   ఆజ్ఞ జ్ఞానము విజ్ఞానం ప్రజ్ఞ ప్రతిజ్ఞ జ్ఞాపకం

2. **చిత్రాన్ని గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

............ని

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఈ	ఈ	ఈ	ఈ	ఈ	ఈ

@KTBS
NOT TO BE REPUBLISHED